# FORMATIVE ASSESSMENT - I (T.S) 9B

## CCE MODEL

**సిలబస్**
1. ధర్మదీక్ష
2. వీరతెలంగాణ
3. వలసకూలీ
(ఉపవాచకం బాలకాండం)

**తెలుగు తరగతి - 9**

సమయం : 45 నిమిషాలు | మార్కులు : 20

| | పుస్తక సమీక్ష | ప్రాజెక్టు పని | నోటు పుస్తకం నిర్వహణా విధానం | లఘుపరీక్ష | మొత్తం |
|---|---|---|---|---|---|
| కేటాయించిన మార్కులు | 10 | 10 | 10 | 20 | 50 |
| వచ్చిన మార్కులు | | | | | |

**I. అవగాహన - ప్రతిస్పందన :**

అ) క్రింది గద్యభాగాన్ని చదివి ఖాళీలు పూరించండి. **4 X 1 = 4 మా**

యుద్ధం మొదలై ఏడు నెలలు గడిచాయి. కొండమీద ఆహారం కొరతవల్ల అందరి ముఖాల్లో ఆకలి తాండవించింది. నైజాం సర్కారు సైన్యం మాత్రం పెద్ద ఎత్తున దాడికి సిద్ధమయి వస్తుందని తెలిసింది. ఆ రాత్రి యుద్ధ పద్ధతుల మీద చర్చ జరిగింది. పన్నెండు గ్రామాల ప్రజలు శత్రువును చీకాకు చేసే పద్ధతులు గ్రహించారు. శత్రు సైన్యం పదిరోజులు తలమునకలైనా కొండమీదికి చేరలేకపోయింది. అన్ని దారుల్లో భీం సైన్యం పెట్టని గోడలై నిలుచున్నది. భీం సైన్యాన్ని జయించడం కష్టమని తేలింది. కానీ అదే గ్రామం పెద్ద కుర్దూ పటేల్ (కుంరం కుర్దు కాదు) మోసం చేసి సర్కారుతో చేతులు కలిపాడు. కొండమీదికి రహస్యంగా దారి చూపాడు. నైజాం సైన్యం దొంగతనంగా, యుద్ధనీతికి విరుద్ధంగా వచ్చింది. రాగానే గోండు వీరుల్ని కాల్చారు. మరెందరినో చీకట్లో చంపారు. గుడిసెల్ని తగులబెట్టారు. "అదిగో కుంరం భీం అక్కడున్నాడు దొరా !" అని కుర్దూ పటేల్ భీం వెనుక నుండి చూపెట్టాడు. ఇంటి గుట్టు బయటపడింది. భీం మీద తూటాలు కురిశాయి. భీం నేలకొరిగాడు.

**ఖాళీలు**

1. నైజాం సైన్యం దొంగతనంగా ..............................................కి విరుద్ధంగా వచ్చింది.
2. పోలీసులకు భీంను చూపెట్టినవాడు ........................................
3. యుద్ధం మొదలై ............................................... నెలలు గడిచాయి.
4. నిజాం సైన్యానికి ................................................... కష్టమని తేలింది.

ఆ) క్రింది పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించండి. **1 X 4 = 4 మా**

5. కోపమొకింతలేదు;.......................................
......................................................... ధర్మనందనున్ ?



SRPUBLICATIONS